# సాంకేతిక నైపుణ్యంతో ముందుకెళ్లాలి

**కాళోజీ మెడికల్ హెల్త్ యునివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ రామానుజరావు ● కిట్స్‌లో సెమినార్**

**హసన్‌పర్తి, జూలై 24 :** ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో ముందుకెళ్ళాలని కాళోజి హెల్త్ యునివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామానుజరావు సూచించారు. ఎర్రగట్టుగుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలో మంగళవారం నూతన విద్యార్థులకు 'జీవన నైపుణ్యాలు-వాటి లాభాలు' అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తతరం సాంకేతిక నైపుణ్యాలతో సమగ్రంగా ఎదగాలన్నారు. మంచి అలవాట్లు మానవీయ విలువలకు పునాదిలాంటిదని, అది ఆశయసిద్ధికి ఉపయోగపడుతుందన్నారు. సాంకేతిక జీవన నైపుణ్యాలను ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి, డీన్‌లు ఎం.రఘురాం, సి.వెంకటేశ్, ప్రొఫెసర్లు కెవి రఘుబాబు, కెవివి శేషగిరి రావు, పీఆర్వో డాక్టర్ దాసరోజు ప్రభాకరాచారి, సైకియాట్రిస్ట్ డాక్టర్ గోపి, మానవీయ విలువల కౌన్సిలర్ మురళీధర్‌రావు పాల్గొన్నారు.



కిట్స్ బృందంతో రామానుజరావు

ఆంధ్రజ్యోతి Wed, 25 July 2018
epaper.andhrajyothy.com/c/30613595

# విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

• కాళోజీ వర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ రామానుజరావు

హసన్‌పర్తి: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలని కాళోజీ యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.రామానుజరావు అన్నారు. కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల అకడమిక్ సెక్షన్ ఆధ్వర్యంలో బీటెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు 'జీవన నైపుణ్యాలు– వాటి లాభాలు' అనే అంశంపై జరిగిన సదస్సుకు రామానుజరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడేతత్వాన్ని పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. నూతన సాంకేతిక నైపుణ్యాలతో సమగ్రంగా ఆలోచించే విధంగా ఎదగాలని చెప్పారు. కార్యక్రమంలో కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, డీన్ ప్రొఫెసర్ రఘురాం, ప్రొఫెసర్ కేవీ.రఘుబాబు, ప్రొఫెసర్ శేషగిరిరావు, పీఆర్‌ఓ ప్రభాకరాచారి, సైకియాట్రిస్ట్ డాక్టర్ గోపి, మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న రామానుజరావు

సాక్షి వరంగల్ సిటీ Wed, 25 July 2018
epaper.sakshi.com/c/30613919



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రామానుజారావు

# విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించాలి

## ■ కాళోజీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామానుజారావు

**భీమారం, జూలై 24:** సాంకేతిక విద్యార్థులకు నైతిక, జీవన నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాళోజీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామానుజారావు అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం 'జీవన నైపుణ్యాలు-వాటి లాభాలు' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంచాలని, బిడియం పోగొట్టాలని అన్నారు. సమస్యలను పరిష్కరించేలా ధైర్యంతో ఉండేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సృజనాత్మకతతో ఆలోచించాలన్నారు. ఇంజినీరింగ్‌లో సాంకేతిక పదాలు పునాదిగా ఉండి కొత్త అంశాలను కనుగొనాలని సూచించారు. విద్యార్థులు మానవీయ విలువలు అలవర్చుకుంటే భవిష్యత్ బాగా ఉంటుందన్నారు. సమాజానికి సేవ చేయాలనే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులకు సమయస్ఫూర్తితో ఆలోచించాలని సూచించారు. మనం చేసే ప్రతి పని సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఎదుగాలన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే అశోక్‌రెడ్డి, ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ గోపి, మురళీధర్‌రావు, ప్రొఫెసర్లు రఘురామ్, రఘుబాబు, శేషగిరిరావు, చంద్రశేఖర్‌రావు, సతీశ్‌చంద్ర, నర్సింహారావు, వెంకటేశ్, ప్రభాకరాచారి, తదితరులు పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు